ప్రజాశక్తి
మంగళవారం 28 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కౌలు చెల్లింపులో ఎడతెగని జాప్యం!

- రాజధాని రైతుల్లో పెరుగుతున్న అసహనం
- కొనసాగుతున్న న్యాయపోరాటం
- కౌంటరు దాఖలుకు 3 వారాలు సమయం కోరిన ప్రభుత్వం
- నిరాకరించిన హైకోర్టు
- 4వ తేదీకి విచారణ వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కౌలు పరిహారం కోసం తుళ్లూరులోని సిఆర్‌డిఎ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న అసైన్డ్ రైతులు (ఫైల్)

రాజధాని రైతులకు వార్షిక కౌలు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. తమకు కౌలు చెల్లింపులు చేయాలని పలువురు రైతులు దాఖలు చేసిన పిటీషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించినా ఇప్పటి వరకు దాఖలు చేయలేదు. మరో మూడు వారాలు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా హైకోర్టు నిరాకరించింది. వచ్చే సోమవారం కల్లా వివరాలతో రావాలని ఆదేశించింది.

ఈ ఏడాది మేనెలలో కౌలు చెల్లించాల్సి ఉండగా ఇంతవరకు ఇవ్వలేదు. ఈ మేరకు రైతులు గత నెలలోనే హైకోర్టును ఆశ్రయించారు. భూములన్నీ రాజధాని నిర్మాణం నిమిత్తం సిఆర్‌డిఎకు ఇచ్చామని, తమకు కౌలు ఆదాయం తప్ప మరో ఆధారం లేకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని రైతులు తమ పిటీషన్‌లో పేర్కొన్నారు. గతంలో కొద్దిమంది రైతులు పిటీషన్ వేస్తే సంబంధిత రైతులకే కౌలు ఇచ్చి పిటీషన్‌ను మూసివేయించారని రైతులు గతనెలలో దాఖలు చేసిన పిటీషన్‌లో తెలిపారు. ఒకవైపు విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తూ మరోవైపు తమకు రావాల్సిన కౌలు చెల్లింపులో ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే ఇబ్బందికి గురిచేస్తున్నట్టు రాజధాని రైతులు వాపోతున్నారు. అయితే ఈ ఏడాది మేనెలలో కౌలు ఇస్తున్నట్టు ఉత్తర్వులు ఇచ్చినా ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు.

29 గ్రామాల పరిధిలో 22,948 మంది రైతులకు 28,128 ఎకరాల భూమికి రూ.183.17 కోట్లు కౌలు పరిహారం విడుదల చేస్తూ మే నెలలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఇంత వరకుఈ నిధులను రైతుల ఖాతాల్లో జమచేయలేదు. ఆరు నెలలుగా సిఆర్‌డిఎ అధికారులను కలుస్తున్నా సానుకూల ఫలితం లేదని రైతులు వాపోతున్నారు.

రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సిఆర్‌డిఎ 2015 జనవరి నుంచి డిసెంబరు వరకు భూ సమీకరణ ద్వారా రాజధాని నిర్మాణం నిమిత్తం తీసుకుంది. 2016 నుంచి కౌలు చెల్లింపులు ప్రారంభించింది. వార్షిక కౌలు అందచేయడంలో మూడేళ్లుగా తీవ్ర జాప్యం జరుగుతోంది. 2016 నుంచి 2019 వరకు ప్రతి ఏటా ఏప్రిల్ నుంచి మే చివరిలోగా వార్షిక కౌలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమయ్యేది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2020 నుంచి ప్రతి ఏటా జూన్ నుంచి ఆగస్టులోగా జమ చేస్తూ వచ్చారు. ఈ ఏడాది మే

2లో

పొలాలను ఖాళీగా ఉంచొద్దు

- నీటి అవసరం, పంట కాలం తక్కువగా ఉండే పంటల సాగుకు ప్రోత్సహించండి
- తాగునీటి అవసరాలకు మాత్రమే సాగర్ నీరు విడుదల
- పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి, నీటిపారుదల మండలి సమావేశంలో కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ శివ శంకర్

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పొలాలను ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ, తక్కువ కాలపరిమితిగల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికా రులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి మరియు నీటిపారుదల సలహా మండలి సమావేశం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, ఉపాధి హామీ చట్టం కింద పొలాల్లో నీటి గుంతలు తీయించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ కంది పంటపై సస్యరక్షణ యాజమాన్య చర్యలు చేపట్టి రైతులు అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. కంది పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ రబీలో పశుగ్రాసం పెంపకంపైనా రైతులు దృష్టి సారించాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ఇ వరలక్ష్మి మాట్లాడుతూ నాగార్జున సాగర్‌లో నీరు తక్కువగా ఉన్న దృష్ట్యా తాగు అవసరాలకు మాత్రమే నీటిని విడుదల చేస్తామని, రైతులకు తమకు సహకరించాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి మాట్లాడుతూ రబీలో సాగు చేసే వరి, మొక్కజొన్న పంటలకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, పెసర, నువ్వుల పంట వేసుకొనే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నామని, విత్తనాలనూ అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అనంతరం 'రైతుకు వందనం' కార్యక్రమం ద్వారా అధిక నికర ఆదాయం పొందుతున్న రైతులను సత్కరించారు.

రూ.11.58 లక్షల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పశర్లపాడులోని లక్ష్మీప్రసన్న ఫెర్టిలైసెర్స్, విఘ్నేశ్వర ఫెర్టిలైసెర్స్ షాపుల్లో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. అనుమతుల్లేకుండా విక్రయిస్తున్న రూ.11.58 లక్షల ఫెర్టిలైసెర్స్, పెస్టిసైడ్, బయో స్టిములెంట్స్ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. 8.25 టన్నుల ఎరువులు, 134.6 లీటర్ల పురుగు మందులు, 91.5 లీటర్ల బయో స్టిములేంట్స్ విక్రయాలను నిలిపేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవసాయాధికారి కె.రమణ కుమార్, ఎస్ఐ వి.రామచంద్రయ్య, వ్యవసాయాధికార్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి పోరాటాలు

- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
- సిపిఎస్‌ను రద్దు చేసేదాక ఉద్యమం
- యుటిఎఫ్ పల్నాడు జిల్లా కౌన్సిల్ తీర్మానం
- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి ఎన్నిక

పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ విద్యా రంగ బలోపేతానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశాలు ఆదివారం గురజాల చల్లగుండ్ల ఫంక్షన్ హాలులో నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులు చిట్టెం వెంకటేశ్వర్లు ఎగురవేయగా, ఎస్‌టిఎఫ్ఐ జెండాను జి.సీతారెడ్డి, యుటిఎఫ్ పతాకాన్ని ఆర్.సాల్మన్‌రాజు ఎగురువేశారు. గురజాల ప్రధాన రహదారిపై ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 3, 4, 5 తరగతులను

2లో

పోటీల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రిని పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్

ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రారంభం

నమోదుకు 13వ తేదీ వరకూ అవకాశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్, ఆడుదాం ఆంధ్ర జిల్లా నోడల్ అధికారి ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పాలపాడు రోడ్డులో ఉన్న ప్రశాంతి నగర్ సచివాలయం-2లో ఆడుదాం ఆంధ్ర ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను జెసి సోమవారం

2లో

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మృతురాలు రేచల్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలోని ఓ ప్రైవేటు కాలేజీలో సోమవారం వెలుగు చూసింది. ప్రకాశం జిల్లా పెద్దారవీడుకు మండలం మల్లవరానికి చెందిన రేచల్‌రెడ్డి (19) పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఎన్ఇసి కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నారు. కాలేజీ హాస్టల్‌లోనే ఉంటున్న రేచల్‌రెడ్డి సోమవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో సిబ్బంది వెళ్లి పరిశీలించగా అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించారని, వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కాలేజీ యాజమాన్యం తెలిసింది. తలకు రాసుకునే వాస్మాల్-33 ఆయిల్ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కాలేజీ యజమాన్యం తెలిపింది. విద్యార్థిని మృతి వార్తను కుటుంబీకులకు తెలపగా వారొచ్చి కన్నీరు మున్నీరుగా విలపించారు.

రావిపాడులో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట మండలం రావిపాడులో రూ.3 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. సబ్‌స్టేషన్ ద్వారా 7 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. నియోజకవర్గంలో నూతనంగా 4 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, మరో 2 సబ్ స్టేషన్ల కోసం ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. రావిపాడులో తాగునీటి సమస్య లేకుండా చేశామని, రూ.41 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జొన్నలగడ్డలో రూ.కోటితో 300 పెద్ద విద్యుత్ స్తంభాలు, 50 కిలోమీటర్ల మేర నూతన ఎల్‌టి లైన్, 11 ట్రాన్స్‌ఫార్మాల ద్వారా 100 కె.వి 24 గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరా కోసం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి పి.చిట్టిబాబు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

24 గంటలు ప్రభుత్వ వైద్యసేవలు

ప్రజాశక్తి - కారంపూడి

మండల కారంపూడిలోని ఆస్పత్రి వైద్యాధికారిగా డాక్టర్ మౌనిక బాధ్యతలు చేపట్టారు. రోగులకు 24 గంటలూ అందుబాటులో ఉంటామని, ప్రజలు ఏ విధమైన అపోహలకూ గురికావొద్దని చెప్పారు. గర్భిణులు, బాలింతలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్యం, సలహాలు అందిస్తామన్నారు. ఎవరికి ఏ అరోగ్య సమస్య వచ్చిన సత్వరమే ప్రభుత్వాస్పత్రికి రావాలని సూచించారు.

రేషన్ సరుకులకు 25లోపు డీడీలు తీయాలి

ప్రజాశక్తి - కారంపూడి

రేషన్ డీలర్లు, ఎమ్‌డియు వాహన ఆపరేటర్లు, విఆర్‌ఒలతో తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ సోమవారం సమావేశమయ్యారు. రేషన్ కార్డుదారులకు ప్రతినెలా సరుకు వాహనం ద్వారా ఇంటివద్దకే వెళ్లి ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్నం భోజనం పథకం కింద వచ్చే నిత్యావసర సరుకులను ఆయా కేంద్రాల దగ్గరికి వెళ్లి అందించాలని చెప్పారు. 25వ తేదీలోపు పంచదార, కందిపప్పు, గోధుమ పిండికి డీడీలు తీయాలన్నారు. ఎమ్‌డియు ఆపరేటర్లు ప్రతినెల 17వ తేదీలోగా స్టాక్ రిటర్న్ చేయలని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కీర్తి స్రవంతి పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

విద్యార్థి దశలో ఆరోగ్యాన్ని సక్రమంగా ఉంచుకోవడం ద్వారా విద్యాభ్యాసం సునాయాసంగా అభ్యసించవచ్చని డాక్టర్ సింధు పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు చైల్డ్ హోమ్‌లో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు డాక్టర్ సింధు కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు, కళ్లజోళ్లు అందించారు.

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి పోరాటాలు

(మొదటి పేజీ తరువాయి)

హైస్కూళ్లలో విలీనం చేయడం సరి కాదన్నారు. పాఠశాలలను, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పూనుకుందని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మోసపూరిత జిపిఎస్ తెచ్చారని, దీనికి తగిన మూల్యం ఈ ప్రభుత్వం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రదమైందని, ఆ గౌరవాన్ని వైసిపి ప్రభుత్వం హరిస్తోందని అన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థికపరమైన బకాయిలను టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లిస్తుందని చెప్పారు. పాఠశాల విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వ విధానాలు ఇబ్బందిగా ఉన్నాయని, పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసేలా వైసిపి విధానాలు ఉన్నాయని అన్నారు. వీటన్నిటిని రాబోయే రోజుల్లో రద్దుచేసి మెరుగైన విద్యా విధానాల అమలు చేస్తామని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఉపాధ్యాయులు మరింత స్ఫూర్తిదాయకంగా పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, తల్లిదండ్రులతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండాలని, సామాజిక స్పృహతో పని చేయాలని పిలుపునిచ్చారు.

జిపిఎస్ రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని, 117 జీవోను రద్దుచేసి 3, 4, 5 తరగతుల విలీనాన్ని నిలిపేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను ఆమోదించారు.

నూతన కమిటీ ఎన్నిక

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ పరిశీలకలుగా పల్నాడు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులుగా పి.ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జి.విజయసారథి, సహాధ్యక్షులుగా ఎ.భాగేశ్వరీదేవి, ఎం.మోహనరావు,

కోశాధికారిగా జె.వాల్యా నాయక్, కార్యదర్శులుగా వి.నాగేశ్వరరావు, ఎం.రవి బాబు, కె.తిరుపతిస్వామి, సి.హెచ్. శ్రీనివాసరావు, ఆర్.అజయ్‌కుమార్, డి.కాంతారావు, ఎ.నాసరరెడ్డి, షేక్ ఆయేషా సుల్తానా, కె.ఉషాశౌరిరాణి, ఎ.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, కె.ప్రకాశరావు ఎన్నికయ్యారు.

ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామ స్థాయిలోని సచివాలయాలలో సోమవారం నుండి రిజిస్ట్రేషన్ మొదలైందని చెప్పారు. ఆటల పోటీలకు సంబంధించి కిట్లు అందాయా? లేదా? అని సచివాలయ సిబ్బందిని వివరాలు అడిగారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన క్రీడాకారులతో మాట్లాడి ఏయే పోటీల్లో పాల్గొంటున్నారో వివరాలు తెలుసుకున్నారు. వచ్చేనెల 13వ తేదీ వరకూ రిజిస్ట్రేషన్ ఉంటుందని, ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టెప్ సిఇఒ పల్లవి, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, క్రీడల హెడ్ కోచ్ పాల్గొన్నారు.

కౌలు చెల్లింపులో ఎడతెగని జాప్యం!

(మొదటి పేజీ తరువాయి)

నెలలోనే ఉత్తర్వులు ఇచ్చినా ఇంత వరకు రైతుల ఖాతాల్లో వార్షిక కౌలు జమకాలేదు. సిఆర్‌డిఎకు భూములు అప్పగించిన రైతులకు పదేళ్లపాటు ఏటా 10 శాతం పెంచేలా అప్పటి టిడిపి ప్రభుత్వం రాజధాని రైతులకు కౌలు సాయం ప్రకటించింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేలు, మూడు పంటలు పండే జరీబు భూముల రైతులకు ఎకరాకు రూ.50 వేలు కౌలు అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మొత్తంపై ప్రతిఏటా 10 శాతం సొమ్ము పెంచి రైతుల ఖాతాల్లో జవయ్యేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్నా చెల్లింపుల్లో జాప్యం చేస్తోంది. 2021 నుంచి ప్రతిఏటా కోర్టులో పిటీషన్ దాఖలు చేసిన తరువాతనే రైతులకు కౌలుసాయం అందిస్తున్నారు. గత రెండేళ్లుగా అసైన్డ్ రైతులకు కూడా కౌలు పరిహారం నిలిచిపోయింది. 29 గ్రామాల్లో 3వేల మంది అసైన్డ్ రైతులు ఉన్నారు. వీరి భూములు కూడా రాజధానికి తీసుకున్నారు. అయితే అసైన్డ్ భూముల అప్పగింతలో అక్రమాలు జరిగాయని సిఐడి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తు పెండింగ్‌లో ఉండటం వల్ల 3 వేల మంది అసైన్డ్ రైతులకు కౌలు పరిహారం నిలిపివేశారు.

రాజ్యాంగ విలువలను పాటించాలి

- **గుంటూరు రేంజి ఐజి పాలరాజు**
- **వర్సిటీలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ**

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మన రాజ్యాంగాన్ని చాలా మందిమి చదువుతున్నా అందులోని విలువలు, ఇతర అంశాలను పాటించలేకపోతున్నామని గుం టూరు రేంజి ఐజి జి.పాలరాజు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో 74వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడు కలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. సభకు డాక్టర్ అంబేద్కర్ చైర్ ప్రొఫె సర్ వై.అశోక్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఐజి మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని యువత అధ్య యనం చేయాలని, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం ఇతర దేశాలతో పోలిస్తే ఎంతో భిన్నత్వాన్ని కలిగి ఉంటుం దని అన్నారు. రాజ్యాంగం గొప్ప విలు వలను కలిగి ఉందని, వాటికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. రాజ్యాం గంలో చేస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు.

భావ విప్లవం ప్రజా స్వామ్యాన్ని ముందుకు తీసుకెళుతుందని, భౌతిక విప్లవానికి కొన్ని పరిమితులు ఉం టాయని, అది తాత్కాలికమేనని చెప్పారు. ప్రత్యేక గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అగ్రికల్చర్ విభాగం స్పెషల్ కమిషనర్ సిహెచ్. హరి కిరణ్ మాట్లాడుతూ రాజ్యాం గాన్ని కలిగి ఉన్న ఇతర దేశాల్లో ఏదో ఒక లోపం కారణంగా వ్యవస్థలు సరిగా పని చేయక సంక్షోభం వస్తోందని, భారత దేశంలో మాత్రం విజయవంతంగా ముం దుకు సాగుతోందని చెప్పారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆలోచనలే ఇందుకు కారణమన్నారు. వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి భారత్ అతిపెద్ద దిక్సూ చిగా నిలుస్తోందని, రాజ్యాంగ రచనకు అంబేద్కర్ చేసిన కృషిని విద్యార్థులు, పరిశోధకులు అధ్యయనం చేయా లని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫె సర్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫె సర్ బి.కరుణ, యూనివర్సిటీ కళా శాలల ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ సిహెచ్. స్వరూపా రాణి, ప్రొఫెసర్ పి.సిద్దయ్య, ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి, సిడిసి డిన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్.ఉదయ్ కుమార్, నూటా అధ్యక్షులు ప్రొఫెసర్ బి.నాగరాజులు పాల్గొన్నారు. డాక్టర్ కె.అబ్రహం లింకన్ వందన సమర్పణ చేశారు.

సభలో మాట్లాడుతున్న ఐజి జి.పాలరాజు

టిడిపిలో రెండు గ్రూపుల ఘర్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మాలకొండయ్య కాలనీలో టిడిపి నాయకుల మధ్య సోమవారం ఘర్షణ తలెత్తింది. తూర్పు నియోజకవర్గం టికెట్టు ఆశిస్తున్న షేక్ ముజీబ్ సోమవారం సాయంత్రం కాలనీలో పర్యటిస్తుండగా కొంతమంది టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. ముజీబ్ ప్రచార రథాన్ని టిడిపి నాయకులు గోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానికులు అడ్డుకోవడంతో ఘర్షణ తలెత్తడంతో ముజీబ్‌తో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరండల్‌పేట పోలీసుస్టేషన్‌కు తరలించి ఇరుపక్షాలను చెదరగొట్టారు. తాను బాబూ ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ఇంటింటికి తిరుగుతుండగా కొంతమంది అల్లరి సృష్టించారని ముజీబ్ పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో చెప్పారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నశీర్ అహ్మద్ కావాలనే తమ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో టిడిపిని 2024లో అధికారంలోకి తెచ్చేందుకు గడపగడపకు తిరుగుతానని అన్నారు.

కుటుంబ కలహాలు, భూవివాదాలపై 'స్పందన'లో ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమ వారం అదనపు ఎస్‌పి శ్రీనివాసరావు, డిఎస్‌పి ప్రకాష్ బాబు, డిఎస్‌పి బాల సుందరరావు ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి వారితో మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసాలకు సంబంధించినవి, సివిల్ కేసుల ఫిర్యాదులు ఉన్నట్లు అదనపు ఎస్‌పి తెలిపారు. ఈ సమస్యలు పరిష్కరించాలి అని వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 'స్పందన'లో ట్రాఫిక్ డిఎస్పి బాలసుందర్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

రెచ్చిపోయిన గొలుసు దొంగలు

- పండరీపురం, బ్రాడీపేటలో ఘటనలు
- ఇద్దరు మహిళల నుంచి రెండు బంగారపు చైన్లు అపహరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు బ్రాడీపేట, పండరీపురంలో సోమవారం గొలుసు దొంగలు రెచ్చిపోయారు. ఇద్దరు మహిళల నుంచి రెండు అత్యంత ఖరీదైన బంగారు గొలుసులను ఆపహరించుకుపోయారు.పండరీపురం మూడోలైనులో నివశించే పాపరాజు వరలక్ష్మి ఉదయం 8.30 గంటలకు ఇంటి వద్ద ఉన్న షాప్ కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ ఉండగా ఇంటి దగ్గర్లో వచ్చేసరికి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై మంకీ క్యాప్ పెట్టుకొని మెడలో 32 గ్రాముల బంగారం గొలుసు లాక్కుని పారిపోయాడు.

ఈ మేరకు పట్టాభిపురం పోలీసులకు వరలక్ష్మీ ఫిర్యాదు చేశారు. అదే విధంగా పండరీపురం ఐదోలైనులో నివసించే చావలి పద్మావతి ఉదయం 11.00 గంటలకు బ్రాడీపేట రెండవ లైన్ లో ని గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా బ్రాడీపేట 5/17 లైన్ వద్దకు వచ్చేసరికి ఒక గుర్తు తెలియని వ్యక్తి మోటార్ బైక్ పై వచ్చి ఆమె మెడలోని 20 గ్రాముల బంగారపు నల్ల పూసల గొలుసును లాక్కొని పారిపోయాడు. పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.

బైకుల అపహరణ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో బైకుల అపహరణకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ వెంకటరావు వెల్లడించిన వివరాల ప్రకారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని నరేంద్ర దేవకాలనీ, నందుల పేట ప్రాంతాల్లో బైకుల అపహరణపై వచ్చిన ఫిర్యాదులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నందులపేటకు చెందిన సయ్యద్ అయాజ్ ఐటిఐ పూర్తి చేసి ఆటోమొబైల్స్ షాప్‌లో పని చేస్తున్నాడు. వ్యసనాలకు బానిసైన అయాజ్ అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలను ఎంచుకున్నాడు. అదే ప్రాంతానికి చెందిన మైనర్ షేక్ మహమ్మద్ జహీర్ తో కలిసి రాత్రివేళ సంచరిస్తూ ఇళ్ళ ముందు నిలిపి ఉంచిన బైకుల అపహరణకు పాల్పడుతున్నట్లు సిఐ వెల్లడించారు. సోమవారం స్థానిక విఎస్సార్ అండ్ ఎన్ వి ఆర్ కళాశాల వద్ద అయాన్, జహీర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, రెండు పల్సర్ బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్సై రమేష్ బాబు పాల్గొన్నారు.

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

మేడికొండూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎపిఎం విజయభారతి, మండల అధికారులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల సమైఖ్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేక ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం సోమవారం మేడికొండూరులో నిర్వహిచారు. జాతీయస్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమం నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు మండలంలోని అన్ని గ్రామ సమైఖ్య సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల వెలుగు ఎపిఎం విజయభారతి తెలిపారు. తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ర్యాలీ ప్రదర్శన జరిగింది. బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, 18 ఏళ్లు నిండిన బాలికలకు మాత్రమే వివాహాలు జరపాలని, ఆడపిల్లలకు చదువుల ప్రాధాన్యత ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్ రావు, డిటి కుంభ శీను, పలు శాఖల అధికారులు గ్రామ సమైక్య మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 35,423
మిర్చి ఎగుమతి	: 34,308
మిర్చి నిల్వ	: 11,420

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,500 - 22,000
నెం.5	9,000 - 17,000
273	17,000 - 17,200
341	11,000 - 19,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 23,500
బడిగి	11,500 - 24,500
దేవనూరు డీలక్స్	14,000 - 20,500
తాలుకాయలు	5,000 - 13,000
ఎసి	
334	8,500 - 20,500
నెం.5	15,000 - 19,000
341	9,000 - 21,000
4884	16,000 - 17,000
సూపర్ 10	21,500 - 21,500
తేజ	9,000 - 23,000
బడిగి	14,500 - 23,500
దేవనూరు డీలక్స్	16,500 -16,500
తాలుకాయలు	5,500 -12,000

స్థలం డాక్యుమెంట్లు పోయినవి

గుంటూరుకు చెందిన బురదగుంట రత్న వజనకుమారి భర్త: బిళ్ళా రాజశేఖర్‌కు చెందిన రెండు రిజిష్టర్డ్ డాక్యుమెంట్లు నెం. (1) 8957/1999 (2) 8959/1999 16 సెంట్లుకు సంబంధించిన డాక్యుమెంట్స్ అమరావతి నుండి జూపూడి వెళుతుండగా మా ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. సదరు డాక్యుమెంట్స్ దొరికినచో 7730804099 కు తెలియజేయగలరు.

ఇట్లు
బి.రత్నవనజకుమారి.

నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, సత్తెనపల్లి
ఓ.యస్.నెం.315/2015

బిట్వీన్:
మాదాను జాస్ఫిన్ మరియొక్కరు ...వాది
మరియు
శ్రీ పోలిశెట్టి సిబాస్టిన్ మరికొంతమంది ...ప్రతివాదులు

టు
ప్రతివాది నెం:8 శ్రీమతి బత్తుల శివనాగ జ్యోతి భర్త.రమేష్, మందడం గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో 8వ ప్రతివాదైన నీకు అనేక మార్లు కోర్టునుండి సమన్లు పంపిననూ తీసుకోనందున, శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుమని కోరినందున ఈ ప్రకటన ద్వారా తెలియపర్చుటమైనది. పై దావాలో మీ హాజరు కొరకు తేది:29-12-2023కి వాయిదా వున్నందున, ఆ రోజు ఉదయం గం॥10-30ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగాను లేదా వకీలు ద్వారా గాను హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని యెడల నీపై పరోక్షమున పై నెంబరు దావా తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుననుసరించి

వాయిదా ది:29-12-2023
సత్తెనపల్లి,
తేది:28-11-2023 ఇట్లు
కుర్రా శ్రీనివాసరావు, వాది తరపు న్యాయవాది,
సత్తెనపల్లి-522403 సెల్:9182570429.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 98/2023

బిట్వీన్ :
పులుసు వీరాంజనేయులు ... వాది
వర్సెస్
గుమ్మా జానకిరామ్, తండ్రి : చలమయ్య, పర్మినెంట్ నివాసం : శివాలయం వీధి, యాదవుల బజారు, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా. .... ప్రతివాది

పై నెంబరు దావాలో వాది నీపై ప్రామిసరీ నోటు దావా దాఖలు చేసియున్నాడు. పై నెంబరు దావాలో, నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, నీకు ముట్టనందున మరియు మీరు తీసుకోనందున శ్రీ కోర్టువారు మీకు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ఉత్తర్వులు జారీ చేసినందున ది. 30-11-2023 తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు చట్టప్రకారం తీర్మానం చేయబడునని ఈ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 30-11-2023

బై కోర్టు ఆర్డర్
జి.వి.హెచ్.ఎస్.ప్రసాద్,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : 99660 79005.

జనరల్ నోటీస్

మహారాజశ్రీ నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐపి నెం. 79/2023

బిట్వీన్:-
వెలుగూరి సురేంద్ర. (48సం॥) S/o నాగేశ్వరరావు గుమస్తా R/o 5/9/53, క్లాక్ టౌన్ సెంటర్, రజకవాడ, నరసరావుపేట, పల్నాడుజిల్లా ...పిటిషనర్
AND
చుక్కా కోటేశ్వరరావు మరియు మరికొందరు ... రెస్పాండెంట్స్

R1) చుక్క కోటేశ్వరరావు (60సం॥) S/o కోటయ్య, C/o గౌరీ శంకర్ ఫ్యాన్సీస్ & జనరల్ స్టోర్స్, కూరగాయల మార్కెట్ సెంటర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No 9394439101.
R2) గజవల్లి మురళి (45సం॥) S/o వెంకట సుబ్బారావు C/o చింతపండు దుకాణం, వినాయకుని గుడి ఎదురు, మల్లమ్మ సెంటర్, పల్నాడు జిల్లా. Cell.No 9440215260.
R3) నూకల ఆంజనేయులు (60సం॥) C/o శ్రీ సాంబశివ జనరల్ స్టోర్స్, శివునిబొమ్మ దగ్గర, నరసరావుపేట రోడ్డు, పల్నాడు జిల్లా. Cell.No 08647225203.
R4) నూకల బాబు (52సం॥) C/o శ్రీ సాంబశివ జనరల్ స్టోర్స్, శివుని బొమ్మ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9399996719.
R5) చిలక లక్ష్మీనారాయణ S/o చిన్న నాగభూషణం, మక్కెనవారిపాలెం, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా, Cell.No: 9701788695.
R6) గుడిపాటి మోహనరావు (60సం॥) S/o పుల్లారావు, గాదంశెట్టి బంగారయ్య షాపు పక్కన నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell No: 9440215260.
R7) వంకాయల సూర్యనారాయణ S/o పెద్దకాంతం C/o ఇనుప కొట్టు, కాటర్ ఫ్యాక్టరీ ముందు, పోస్ట్ ఆఫీస్ ఎదురు, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా. Cell.No: 9440342497.
R8) కొత్త మాసు నాగేశ్వరరావు C/o ఫ్లై ఓవర్ కింద పచారి షాపు, భావన్నారాయణ స్వామి గుడి ఎదురు, నరసరావుపేట,పల్నాడు జిల్లా. Cell.No: 6302333817.
R9) కంభంపాటి చలమయ్య గారి చెల్లెలు S/o సుబ్బారావు, C/o ఎం.జి.సి మార్కెట్ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9291906488.
R10) కంభంపాటి సుబ్బారావు S/o చలమయ్య, C/o ఎం.జి.సి మార్కెట్ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9291906488.
R11) కంభంపాటి జయలక్ష్మి W/o చలమయ్య, C/o ఎం.జి.సి మార్కెట్ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9291906488.
R12) కొలిపాకు సాయి కుమారి W/o సాయికుమార్, C/o నాగమ్మ హొటల్ పైన, కాకుమాను వారి వీధి, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9291702749.
R13) బొడ్డు రామారావు S/o నాగేశ్వరరావు C/o శ్రీరాంపురం, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9573195195.
R14) కూరపాటి రామలింగాస్వామి S/o వెంకటప్పయ్య, జెండా చెట్టు విధి దగ్గర సత్తెనపల్లి, పల్నాడు జిల్లా. Cell.No: 9247451599.
R15) కొత్తమాస కాశీ విశ్వనాథ్, ఉచ్చయ్య షాపు వద్ద, గుంటూరు రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No:9441615220.
R16) నూకల రాధాకృష్ణమూర్తి, బాలాజీ ఫౌండరీ లైన్ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9293701363.
R17) సౌజన్య గంగదాసు w/o రామిరెడ్డి, C/o విశ్వసాయి ఆయిల్ మిల్, (128 ఆయిల్ మిల్) నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell.No: 9295700357.

పై నెం. ఐపిలో శ్రీ కోర్టు వారు R1 నుండి R17 వరకు నోటీసులకు ఆర్డర్ వేసి ఉన్నారు.సదరు నోటీసులు ముట్టిన పిదప ది.18-12-2023 న ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు.
చుక్కా పద్మావతి మద్దాళి,
న్యాయవాది, పిడుగురాళ్ళ.
పల్నాడు జిల్లా.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE :: BAPATLA
I.P.No. 19 /2023.

Between:-
Shaik Mastan Ahamad. .. Petitioner
and
Shaik Taju and others. ..Respondents.
To
Respondents i.e.
1.Shaik Taju, S/o. Sattar, Muslim, aged about 45 years, Business, R/o. Santhi Nagar, Ponnur Town, Guntur Dist., J.C.J.C., Ponnur.
2.Shaik Nagoor Basha, S/o. not known, Muslim, aged about 45 years, Post-Master, R/o. Mubarak Nagar, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
3.Shaik Altaf Hussain, S/o. Mastan Vali, Muslim, aged about 39 years, Business, R/o. Near Mindala Hospital, Islampet, Bapatla Town, Bapatla District, J.C.J.C., Bapatla.
4.Arikatla Vamsi Krishna, S/o.Subba Reddy, Hindu, aged about 30 years, Business, R/o. Nidubrolu, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
5.Inaganti Rama Krishna, S/o. not known, Hindu, aged about 52 years, Business, R/o. Yasin Enclave, Opp. Raja Rao Hospital, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
6.Ramineni Sridhar, S/o. Subba Rao, Hindu, aged about 47 years, Business, R/o. Chintalapudi Village/Post, Ponnur Mandal, Guntur District, J.C.J.C., Ponnur.
7.Veluvolu Anandaiah, S/o. not known, Hindu, aged about 57 years, Ex-Army, R/o. Mulukuduru Village, Ponnur Mandal, Guntur District, J.C.J.C., Ponnur.
8.Devabathuni Rajani Kumari, W/o. Sambasiva Rao, Hindu, aged about 49 years, Business, R/o. P.B.N. College Road, Srinivasam Apartment, Nidubrolu, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
9. Avvaru Venkateswra Rao, S/o. not known, Hindu, aged about 62 years, Business, R/o. Vasavi Towers, Sri Sai Aditya Residency, Itikampadu Road, 1st Lane, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
10. Yemineni Brahmam, S/o. Venkateswarlu, Hindu, aged about 57 years, Business, R/o. Opp. Andhra Bank Road, Nidubrolu, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
11.K. Siva Naga Narasimha Rao, S/o. not known, Hindu, aged about 40 years, Private Employee, R/o. Mulukuduru Village, Ponnur Mandal, Guntur District, J.C.J.C., Ponnur.
12. Dasari Nageswara Rao, S/o. Brahmam, Hindu, aged about 45 years, Business, R/o. G.N.R. Residency, P.B.N. Collage Road, Nidubrolu, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
13. Kotamsetty Hanumantha Rao, S/o. Krishta Rao, Hindu, aged about 49 years, Business, R/o. Weavers Colony, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.
14. Kode Kondalu, S/o. note known, Hindu, aged about 35 years, Business, R/o. Upparapalem Village/Post, Ponnur Mandal, Guntur District, J.C.J.C., Ponnur.
15. Neeli Venkata Rao, S/o. Venkateswarlu, Hindu, aged about 50 years, Business, R/o. Kattempudi Cross Roads, G.B.C.Road, Kattempudi Village/Post, Ponnur Mandal, Guntur District, J.C.J.C., Ponnur.
16. Shaik Bude Sha @ Bude Mastry, Muslim, aged about 51 years, Business, R/o. Star Clutch Repairing Works, Opp. Yes Bank, G.B.C.Road, Ponnur Town, Guntur District, J.C.J.C., Ponnur.

The above numbered I.P. was filed by the Petitioner to declare him as Insolvent before the above Hon'ble Court. The Hon'ble Court ordered to publish the General Notice in News Paper that if any person have any objection with regard to the above I.P. they may attend before the Hon'ble Court in person or through an Advocate on 30.11.2023 at 10.30 AM. Otherwise, the Petition will be decide against you indirectly.
Adjournment Date : 30.11.2023.

With the orders of the Hon'ble Court.

Chaitanya Pondugala,
Advocate for Petitioners,
Bapatla/Ponnur.
Cell : 9182964669.

ఎంపిడిఒకు రాజీనామా పత్రాన్ని ఇస్తున్న శ్రీనివాస్‌నాయక్

వెంకటాయపాలెం ఉపసర్పంచ్ రాజీనామా

ప్రజాశక్తి- బెల్లంకొండ

మండలంలోని వెంకటాయపాలెం ఉపసర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు పత్రాన్ని ఎంపిడిఒ వెంకటరెడ్డికి సోమవారం అందించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను 10వ వార్డు సభ్యునిగా కొనసాగుతానని, రెండున్నరేళ్ల తన పదవీకాలం పూర్తయిన సందర్భంగా 8వ వార్డు సభ్యులు భూక్య నాగమ్మభాయ్‌కు ఉపసర్పంచ్ పదవి అప్పగించేందుకు రాజీనామా చేశానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.జ్యోతి సముద్రం, మాజీ సర్పంచ్ మేళం శ్రీరామ్ మూర్తి, భూక్య శ్రీను నాయక్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పెన్షనర్లు, అసోసియేషన్ నాయకులు

సంకల్పమే మా ఉద్యమానికి ఊపిరి

భవనాన్ని ఖాళీచేసేదాగా ఉద్యమం

13వ రోజుకు పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

తమలోని సంకల్ప బలమే తమ ఉద్యమానికి ఊపిరి పోస్తుందని, విజయమార్గం వేస్తుందని పెన్షనర్లు ఉద్ఘాటించారు. పెన్షనర్ల భవనంలో షాపును నిర్వహిస్తున్న పయనీర్ ఆటో మొబైల్స్ యాజమాన్యం తక్షణమే ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు చేపట్టిన ధర్నా సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పెన్షనర్లు మాట్లాడుతూ తాము ఇప్పటికే తహశీల్దార్, ఆర్‌డిఒను కలిసి పరిస్థితిని వివరించామని, మరో రెండు మూడ్రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని వారు చెప్పారని అన్నారు. అప్పటి వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ధర్నాలో లక్ష్మీనారాయణ, మురహరిరావు, ఎ.ప్రభుదాస్, రంగారెడ్డి, లియోరాజు, రామకోటయ్య, జయలుద్దీన్, బిడిఆర్ పాల్గొన్నారు.

వృద్ధురాలికి నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక తిమ్మాయపాలెం రోడ్డుకు చెందిన పందిరి లక్ష్మి అనే నిరుపేద వృద్ధురాలికి సంకల్ప సేవా సమితి సహకారంతో పట్టణానికి చెందిన సయ్యద్ కరిమున్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా బియ్యం,

నిత్యావసర వస్తువులు, కూరగాయలను సోమవారం వితరణిచ్చారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జిమ్ జానీ మాట్లాడుతూ నిలువ నీడలేని నిరుపేద వృద్ధురాలికి సాయం కోసం ప్రతిపాదించగా సయ్యద్ కరిమున్ స్పందించారని చెప్పారు. నియోజకవర్గంలో నిరుపేదలకు, నిస్సహాయులకు, అనాధలకు, తమ సంస్థ ద్వారా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

ఇళ్లు దగ్ధమై రోడ్డున పడ్డాం

విద్యుద్ఘాతంతో ఆరు పూరిళ్లు దగ్ధమై నెలరోజులవుతున్నా తమను ఏ అధికారీ కన్నెత్తి చూడలేదని బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడుకు చెందిన దళిత వ్యవసాయ కూలీలు ఆవేదన వ్యక్తంచేశారు. కూలి పనులు చేసుకుంటూ బతికే తమ ఇళ్లు కాలిపోవడంతో పిల్లపాపల్ని వేసుకుని కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని, తమను ఆదుకోవాలని బాధితులు ఉప్పుతోళ్ల చిన్న అంకమ్మరావు, త్రిమూర్తి, శ్రీను, గుంజి అజిత్, వేముల రమణ, చల్లా నరసమ్మ వేడుకున్నారు.

పొలం ఆక్రమించి ప్లాట్‌లు వేశారు

వారసత్వంగా సంక్రమించిన 5.81 ఎకరాల్లో పోట్ల రాధాకృష్ణమూర్తికి కొన్నేళ్ల క్రితం మూడెకరాలు విక్రయించామని, అయితే ఆ పొలం పక్కనే ఉన్న తమ 2.81 ఎకరాలను కూడా రాధాకృష్ణమూర్తి ఆక్రమించి ఇళ్ల ప్లాట్‌లు వేశారని, ఇదేమని ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోవాలంటూ బెదిరిస్తున్నాడని వినుకొండకు చెందిన రైతులు నూనె వెంకయ్య, వెంకట్, మరియదాసు, వెంకటేష్ ఫిర్యాదు చేశారు. దీనిపై వినుకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని, తమ న్యాయం చేయాలని వేడుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, 'జగనన్నకు చెబుదాం'కు వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. పల్నాడు కలెక్టరేట్‌లోని డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జెసితోపాటు డిఆర్‌ఒ వినాయకం, పులిచింతల ప్రాజెక్టు ప్రత్యేకాధికారి వసంతబాబు 120 అర్జీలు స్వీకరించారు. అర్జిదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భోజనం సమకూర్చగా వారిని జెసి సత్కరించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సర్వే రిపోర్టు ఇవ్వడం లేదు

బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెంలో తన అత్తగారికి చెందిన 1.81 ఎకరాల పొలాన్ని సర్వే చేసిన అధికారులు రిపోర్ట్ ఇవ్వడం లేదని, 6 నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని మాచవరం మండలం రుక్మిణిపురానికి చెందిన ఇనుముల పెద్ద రామయ్య ఫిర్యాదు చేశారు.

పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం లేదు

2019లో గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద మూడెకరాల పొలం కొనుగోలు చేశానని, దీనిపై వివాదాలేమీ లేకున్నా రెవెన్యూ అధికారులు తన పేరు మీద పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నూజెండ్ల మండలం కొత్తనాగిరెడ్డిపాలేనికి చెందిన వికలాంగుడు లేళ్ల వెంకటేశ్వర్లు అర్జీనిచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని, వికలాంగుడుని అనే కనికరమైనా లేకుండా రెవెన్యూ అధికారులు తిప్పుకుంటున్నారని వాపోయారు.

పొలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారు

ప్రభుత్వ పోరంబోకు భూమిని బాగు చేసుకుని 15 ఏళ్లుగా సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, ఈ నేపథ్యంలో ఈ భూమిపై కన్నేసిన జానీ, సిలార్, మరో ఇద్దరు మహిళలు దౌర్జన్యం చేస్తున్నారని పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన దొప్పలపూడి మరియమ్మ ప్రజా సంఘాలతో కలిసి ఫిర్యాదు చేశారు. పొలంలోకి అడుగు పెడితే చంపేస్తామని బెదిరించడంతో పాటు కులం పేరుతో దూషించారని చెప్పారు.

రూ.100 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

కరపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షం విమర్శలు చేస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. నూజండ్ల మండలం, కొత్తఉప్పలపాడులో సోమ వారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి అధికారులతో కలసి ఆయన హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి రూ.100 కోట్లతో నిర్మించేందుకు స్థల పరిశీలన పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. పట్టణంలో 15 ఎకరాల్లో స్టేడియం నిర్మిస్తున్నట్లు తెలిపారు. నూజెండ్ల వెళ్లే రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించామని, మండలంలో గుండ్లకమ్మ నదిపై రెండు బ్రిడ్జిలను, ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అప్పాపురం, కొండప్రోలు, తిమ్మాపురం గ్రామాల్లోని అగ్రహారం భూములకు రీసర్వే నిర్వహించి రైతులకు పూర్తి హక్కు కల్పించామన్నారు. వినుకొండలో కొండపైనున్న రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్డు వేశామని, దేవాలయాన్ని పున:నిర్మిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యమిస్తోందన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల రిజిస్ట్రేషన్ సోమవారం నుండి మొదలైనట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను కలెక్టరేట్‌లో జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్, స్టెప్ సిఇఒ పల్లవితో కలిసి ఆవిష్కరించారు.

గణపవరంలో సిజిజిబి బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి - నాదెండ్ల

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న బ్యాంకు చైర్మన్ టి.కామేశ్వరరావు

చైనత్య గోదావరి గ్రామీణ బ్యాంకు 54వ శాఖను మండలంలోని గణపవరంలో బ్యాంకు చైర్మన్ టి.కామేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపాజిట్లపై ఇతర బ్యాంకుల కంటే తమ బ్యాంకు అధిక వడ్డీని ఇస్తున్నట్లు చెప్పారు. సన్నా, చిన్నకారు రైతులకు, బడుగు, బలహీన వర్గాలకు చేయుతనిస్తూ గ్రామీనులకు సేవల్లో ముందజలో ఉందన్నారు. అన్ని రకాల రుణాలిస్తున్నామని, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. తమ బ్యాంకు ప్రస్తుతం నాలుగు ప్రాంతీయ కార్యాలయాలతో, 253 శాఖల ద్వారా పనిచేస్తూ రూ.9378 కోట్లకు పైగా డిపాజిట్లు కలిగి ఉందని, రూ.10402 కోట్లకు పైగా రుణాలు మంజూరు చేసిందని, గత సెప్టెంబర్ నాటికి రూ.156 కోట్లకు పైగా లాభాలను అర్జించిందని వివరించారు. కార్యక్రమంలో నరసరావుపేట ప్రాంతీయ మేనేజర్ సిహెచ్.శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ ఎన్.భరత్ యాదవ్, క్యాషియర్ వి.కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కు.ని. ఆపరేషన్ పురుషులూ చేయించుకోవచ్చు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ను పురుషులు కూడా చేయించుకోవచ్చని, ఈ విషయంలో అపోహలకు గురికావొద్దని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి అన్నారు. వ్యాసక్టమీ వారోత్సవాల్లో భాగంగా 'కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం, జీవితంలో ఆరోగ్యం, ఆనందం' అనే నినాదంతో సోమవారం అవగాహన ర్యాలీని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం నుండి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా గణాంక శాఖ అధికారి నీలకంతేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ జి.చంద్రశేఖర్, ఎస్‌కె ఖాజావలి, పాల్గొన్నారు.

400 మంది రైతులకు 221 ఎకరాల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లిపర

రైతు సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టినట్లు తెనాలి శాసనసభ్యులు అన్నా బత్తునిశివకుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన బొమ్మువానిపాలెం అన్నవరపు లంక గ్రామాల్లో సొసైటీ భూములు సాగు చేస్తున్న 400 మంది రైతులకు 221 ఎకరాల భూమికి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి గ్రామాలలో సచివాల వ్యవస్థ ఏర్పాటు చేసి ఆయా సచివాలయాల్లో విఆర్వో సర్వేయర్లు నియమించి సచివాలయానికి వచ్చిన రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులకు కావలసిన సబ్సిడీ విత్తనాలు రైతులకు కావాల్సిన సలహాలు సంప్రదింపులు ఇచ్చే విధంగా ఆర్ బి కే కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు

పట్టాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎమ్మెల్యే, సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము ఇవ్వని విధంగా సొసైటీ భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెనాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ అవుతు సీత నగేష్ రెడ్డి ఎంపీపీ భీమవరపు పద్మావతి సర్పంచ్ కొల్లి రజిని ఎంపీడీవో విజయలక్ష్మి తాసిల్దార్ నాంచారయ్య అధికారులు వైయస్సార్సీపి పార్టీ మండల అధ్యక్షులు అవుతూ పోతిరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నగర అభివృద్ధికి యునిడో సహకారం : కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో కాలుష్యరహితంగా అభివద్ధి పనులు చేపట్టడానికి యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యునిడో) సహకరిస్తుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో యునిడో ప్రతినిధులు కమిషనర్‌ని కలిసి యునిడో సహకారంతో నగరంలో చేపడుతున్న పనులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలుష్యరహిత నగరంగా గుంటూరు నగరాన్ని మార్చుకోవడంలో యునిడో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫండ్ (జిఈఎఫ్) ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. యునిడో సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, సదరు పనులు చివరి దశకు వచ్చాయని, త్వరలో గ్రిడ్ అనుసంధాన పనులు కూడా చేస్తామన్నారు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణకు కేటాయించిన ఈ-ఆటోల పనితీరును కూడా యునిడో పరిశీలిస్తుందన్నారు. యునిడో సహకారం వలన రానున్న కాలంలో గుంటూరు నగరం స్వచ్ఛ నగరంగా, కాలుష్యరహిత నగరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యునిడో బందం సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్‌ని, క్షేత్ర స్థాయిలో ఈ-ఆటోల పనితీరుని, నాయడుపేట జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లను పరిశీలించారు. కార్యక్రమంలో వాషింగ్టన్ డిసి సీనియర్ ఎవల్యూషన్ ఆఫీసర్ నీరజ్‌కుమార్ నేగి, పిపిపి స్పెషలిస్ట్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ బర్గర్, యునిడో ప్రాజెక్ట్ డాక్టర్ నందపాల్ సింగ్ జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కారం

ఎంటిఎంసి రాజధాని ప్రాంత యూనియన్ కమిటీ 17 మందితో ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎంటిఎంసిలో విలీనమైన రాజధాని ప్రాంత మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకోవాలని, వారి జీతం రూ. 15వేలు, మెడికల్ అవవెన్స్ రూ. 6వేలు కలిపి రూ. 21వేలు వేతనం ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ వేణు, ఎంటిఎంసి యూనియన్ కార్యదర్శి, గౌరవాధ్యక్షులు ఎస్ ఎస్ చంగయ్య, ఎం రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాజధాని ప్రాంతం ఎర్రబాలెంలో మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. కార్మికులకు పెండింగ్ ఉన్న జూన్ నెల జీతం వెంటనే చెల్లించాలన్నారు. వారికి యూనిఫాం, సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని కోరారు. కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కి యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు.

మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్, పెట్రోల్, డీజిల్ ,నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, అరాకొర జీతాలతో బ్రతుకు లిడుస్తున్న కార్మికులు పెరుగుతున్న ధరలను అందుకోలేక తీవ్రమైన ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులంతా సంఘటితమై పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సిఐటియు ఎన్ని ఆటంకాల నైనా ఎదుర్కొంటుందని, కార్మిక వర్గానికి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు. సంఘం అండతో కార్మికులు తమ హక్కులను సాధించుకునేందుకు సిద్ధం కావాలని కోరారు సమావేశంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు కే మరియమ్మ, టి బాబు, కుచేలరావు టి ఆదిలక్ష్మి కే నాగమణి పాండు తదితరులు మాట్లాడారు. తొలుత సిఐటియు పతాకాన్ని చంగయ్య ఆవిష్కరించారు. సమావేశం విజయవాడలో మృతి చెందిన విజయవాడ నగర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మన్యం డేవిడ్ కు సంతాపాన్ని తెలిపింది. ఈ సందర్భంగా ఎంటిఎంసి రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని 17 మందితో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎం రవి, అధ్యక్ష, కార్యదర్శులుగా కె మేరి, టి బాబు ఎన్నికయ్యారు.

శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలను పెంచితే లాభదాయకం : ఎడిఎ

ప్రజాశక్తి - దుగ్గిరాల

శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలను పెంచాలని, లేకుంటే అవి జబ్బుల బారినపడి యజమానులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని దుగ్గిరాల ఎడిఎ డాక్టర్ ఆర్.అపర్ణ అన్నారు. ప్రస్తుత సీజన్లో గొర్రెలకు వచ్చే బొబ్బ రోగం (షీప్ ప్యాక్స్) పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రోగం వచ్చిన తర్వాత జీవాలు మరణించే అవకాశం ఎక్కువగా ఉందని, అందువల్ల రోగం బారిన పడిన తర్వాత వైద్యం చేయించడం కంటే అవి రోగాల బారిన పడకుండా ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇందుకుగాను ముందుగా టీకాలు వేయించాలని, మురుగునీరు తాగకుండా శుభ్రమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. గాలి, వెలుతురు ఉండేటట్లు షెడ్లను ఏర్పాటు చేయాలని, వర్షం నీరు నిల్వ ఉండకుండా ఎత్తులో షెడ్లను నిర్మించాలని చెప్పారు. షెడ్లను ప్రతిరోజూ శుభ్రపరచాలన్నారు. గడ్డితో పాటు రోగ నిరోధక శక్తిని పెంచే బలవర్ధకమైన ఆహారం ముఖ్యంగా ప్రోటీన్స్ (వేరుశనగ చెక్క పెరుగు కలిపి) పెట్టాలని సూచించారు. బొబ్బ రోగ లక్షణాలు ఈ క్రింది విధంగా ఉంటాయని తగు జాగ్రత్తలు తీసుకుంటే నివారించ వచ్చని తెలిపారు. జీవాలకు తీవ్రమైన జ్వరంతోపాటు కళ్ల నుండి నీరు కారటం, పెదవులు, తలకాయ వాపు, మేత మేకపోయటం. వివిధ భాగాల్లో వాపులు, ఎర్రని కురుపులు, ఈ లక్షణాలను కనిపించిన జీవాలను వెంటనే మిగతావాటి నుండి వేరు చేయాలని డాక్టర్ అపర్ణ తెలిపారు. గాలి ద్వారా వైరస్ వ్యాపిస్తుందని, వైరస్ బారిన

పడిన జీవాలు బతికే అవకాశాలు తక్కువని వివరించారు. ప్రస్తుతం మాంసానికి మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో గొర్రెల పెంపకం చాలా లాభదాయకమన్నారు. మండల వ్యాప్తంగా 2928 గొర్రెలు, 1021 మేకలు ఉన్నాయని తెలిపారు. సాంకేతిక పద్ధతి ద్వారా లాభదాయంగా జీవాలను పెంచడానికి అవసరమైన సలహాల కోసం పశు వైద్యశాల డాక్టర్లను సంప్రదించాలని సూచించారు.

జిఎంసి కార్మికుడి కుటుంబానికి పరిహారం

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందిచ డానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. జిఎంసి ఇంజినీరింగ్ విభాగంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో, వెహికిల్ షెడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ టి.తిరుపతయ్య మరణించాడు. సోమవారం కమిషనర్ జిఎంసి కార్యాలయంలో తిరుపతయ్య భార్య సుందరమ్మకు రూ.2 లక్షల చెక్‌ను అందచేశారు. అలాగే పిఎఫ్ కూడా త్వరగా అందచేలా చూడాలని అధికారుల్ని ఆదేశించారు.

చెక్కు అందచేస్తున్న కమిషనర్

అత్యుత్తమ కోచింగ్ కౌండిన్య ఐఎఎస్ లక్ష్యం

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు అత్యుత్తమ కోచింగ్ అందుబాటులోకి తేవడమే కౌండిన్య ఐఎఎస్ అకాడమీ లక్ష్యమని కౌండిన్య ఐఎఎస్ అకాడమీ చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ అన్నారు. సోమవారం ఉదయం పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామం శివారులో గల కౌండిన్యపురంలోని కౌండిన్య భవన్ లో గ్రూప్ 2 పోటీ పరీక్షల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రూప్ టు పరీక్షల నోటిఫికేషన్ త్వరలో రాబోతుందని నిరుద్యోగులు సరైన ప్రణాళికతో ప్రిపేర్ అయితే విజయం సాధించవచ్చునన్నారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జి పెంపొందే విధంగా అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమంలో కౌండిన్య ఐఎఎస్ అకాడమీ శిక్షణా తరగతుల పర్యవేక్షకులు వై. సత్యనారాయణ, విశ్రాంత ఇన్‌కం టాక్స్ అధికారి గోపీనాథ్, రోడ్డు రవాణా సంస్థ అధికారి కృష్ణవేణి డాక్టర్ టిసేవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మారుతి ఫౌండేషన్ ఛైర్మన్ వితరణ

కార్మికులకు దుస్తులు, అనాథ పిల్లలకు అల్పాహారం అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

మారుతి ఫౌండేషన్ ఛైర్మన్ జంగాల సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు తాడేపల్లి టిడిపి కార్యాలయం, ఆయన ఇంటి వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మందికి రిక్షా కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. అమరావతి కరకట్టపై ఉన్న చిగురు ఆశ్రమంలో అనాథ పిల్లలకు ఉదయం పూట అల్పాహారం అందజేశారు. తాడేపల్లి టిడిపి కార్యాలయంలో ఆదివారం మారుతి వెంచర్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు రూ.పది వేలు, రన్నర్స్‌కు రూ.5 వేలు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంబశివరావుకు పట్టణం, మండలానికి చెందిన పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అభినందనలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుల వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు, కొమ్మారెడ్డి కిరణ్, లింగంశెట్టి కిషోర్, కాట్రగడ్డ మధుసూదనరావు, ఎస్‌కె కాలేషా, డి.సుందరరావుయాదవ్, వి.స్టాలిన్, ఎస్‌కె ఖాశింబాబు, సిహెచ్.బుల్లిబాబు, పి.శివయ్య, ఎస్‌కె నాగూల్‌మీరా, పిచ్చయ్య, కుసుమ, ఈపూరి బాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ఈఆర్వోలు, అసిస్టెంట్ ఈఆర్వోలు బిఎల్వోలతో సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రత్యేక సారాంశ సవరణ-2024లో భాగంగా జాగ్రత్తగా క్లెయిమ్స్ పరిశీలన చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో ఈఆర్వోలు, అసిస్టెంట్ ఈఆర్వోలు, బిఎల్వోలతో సమీక్ష సమావేశం జరిగింది. నియోజకవర్గాల వారిగా క్లెయిమ్స్, ఫిర్యాదుల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్లెయిమ్స్, ఫిర్యాదులను ఎలా పరిశీలించి డిస్పోజ్ చేస్తున్నారో ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫామ్ 7 దంఖాస్తులను ఎలా డిస్పోజ్ చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఫామ్ 7,8, ఫోటో సిమిలర్ ఎంట్రీలకు సంబంధించి అవసరమైన చర్యలు జాగ్రత్తగా తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీలు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకొని అనుగుణంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం,ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న లీగల్ మెట్రాలజి అధికారులు

తూనికలు,కొలతల మోసాలపై జాగ్రత్త

లీగల్ మెట్రాలజీ జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.అల్లురయ్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తూనికలు కొలతల మోసాలపట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.అల్లురయ్య అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరవుపేట రెడ్డి నగర్ లో గల శారద జూనియర్ కళాశాలలో సోమవారం పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.అల్లురయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కలిగి వుండాలని వస్తువులు కొనుగోలు సమయంలో తూనికలు, కొలతల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పుడు తూకం రాళ్లతో మోసం చేస్తారని , తూకం రాళ్ల వెనుక భాగాన లీగల్ మెట్రాలజీ విభాగం వారు 2 ఏళ్లకు ఒకసారి వేసే ముద్ర వున్నదీ లేనిది చూసుకోవాలన్నారు. వినియోగ దారుల వ్యవహారాలు, ఆహార,పౌరసరఫరాల శాఖ కమిష నర్ వినియోగదారుల అవగాహన నిమిత్తం తయారుచేసిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ముప్పాళ్ల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞనారాయణ, మహిళ అధ్యక్షు రాలు పి.సౌజన్య, జాయింట్ సెక్రటరీ షేక్ షాముల్ల పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాల్లో

ప్రజాశక్తి-మాచర్ల

కార్తీక పౌర్ణమి, సోమవారంనాడు రావడంతో పట్టణంలోని శివాలయాల్లో రద్దీ నెలకొంది. శ్రీ గంగా పర్వతవర్ధనీ సమేత శ్రీ చింతల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

కుటుంబ ఆస్థి వివాదాలే అధికం

'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆస్థి,ఆర్థిక, కుటుంబ,సైబర్, ఉద్యోగం పేరిట మోసాలపై ఫిర్యాదులు అందుతున్నాయని పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగన్నన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల ఫిర్యాదులు స్వీకరించారు.

ఇంటిని కాజేయాలని చూస్తున్నారు

దగ్గరి బంధువులే ఇంటిని ఆక్రమించాలని చూస్తున్నారని దీనిపై అమ రావతి పోలీసులకు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని అమరావతి మండలం ఉంగుటూరుకి చెందిన పేరేచర్ల ధనలక్ష్మి ఫిర్యాదు చేశారు. తన భర్త గోపి,సోదరుడు వేణులకు వారి తండ్రి చనిపోయే ముందు రెండు ఇళ్లను ఇద్దరు కుమారులకు వీలునామా రాసి ఇచ్చాడని చెప్పారు. తమ ఇంటిని కాజేయాలనే ఉద్దేశ్యంతో బావ వేణు, తోడి కోడలు శ్రీలక్ష్మీ లు దౌర్జన్యం చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే దాడి చేశారని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

విక్రయించిన పంటకు డబ్బులివ్వట్లేదు

తాను పండించిన మిర్చికి చెల్లించాల్సిన మిగిలిన డబ్బులను వ్యాపారి ఇవ్వడం లేదని సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన రైతు కట్టా సాంబశివరావు ఫిర్యాదు చేశారు. పిడుగురాళ్ళకు చెందిన ఇద్దరు వ్యాపారులకు రూ.14 లక్షలకు విక్రయించగా రూ.7 లక్షలు చెల్లించి ఒక వారం వ్యవధిలో మిగిలిన డబ్బులు చెల్లిస్తామని చెప్పారని, ఈలోగా అందులో ఒక వ్యాపారి చనిపోయారని, చెల్లించాల్సిన మిగిలిన డబ్బుతో తనకు సంబంధం లేదని దిక్కున్న చోట చెప్పుకోమని రెండో వ్యాపారి బెదిరిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు

వృత్తి రీత్యా గుంటూరు కోర్టులో టైపిస్టుగా పనిచేస్తున్నానని, నరసరావుపేటలో ప్రకాష్ నగర్ లో ఒక గది అద్దెకు తీసుకొని నివసిస్తు న్నానని, గదిలో తాను లేని సమయంలో గుర్తు తెలి యని వ్యక్తులు పలుమార్లు ప్రవేశించి కొంత నగదు అపహరించారని పి.సాల్మన్ రాజు ఫిర్యాదు చేశారు. గదిలో ఉనన తన సామాన్లు, బట్టలను ధ్వంసం చేస్తున్నారని దీనిపై 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని , తగిన న్యాయం చేయాలని కోరారు.

అద్దెకిచ్చిన కారును తాకట్టుపెట్టాడు

అద్దె నిమిత్తం తన కారును తీసుకుని వేరే వారికి తాకట్టుపెట్టుకున్నాడని నరసరావుపేట మండలం జొన్నల గడ్డకు చెందిన పిల్లుట్ల జ్ఞాన సతీష్ కుమార్ ఫిర్యాదు చేశారు. తన వద్ద రెండు కార్లు ఉండగా అందులో ఒక కారును పెట్లూరి వారి పాలెంకు చెందిన వ్యక్తి 3 నెలలు అద్దె చెల్లిస్తానని తీసుకున్నాడని చెప్పారు. తన కారు తనకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

రిజిస్ట్రేషన్ చేసుకోవట్లేదు

తనకు చెందిన 1.09 సెంట్ల వ్యవసాయ భూమి ని ఏలూరు జిల్లాకు చెందిన మెరుగుపోయిన పెద్దిరాజులకు విక్రయించాలని, విక్రయ అగ్రిమెంట్ రాయించుకుని రూ.3.50 లక్షలు చెల్లించాడని మిగతా డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోమని ఏడాది నుండి అడుగుతుంటే జాప్యం చేస్తున్నాడని ముప్పాళ్ళ మండలం దమ్మాల పాడుకు చెందిన ఆటో డ్రైవర్ గనుపల్లి భరత్ రాజు చెప్పారు.తన పొలంతో పాటు మరి కొంత మంది పొలాన్ని కొనుగోలు చేసి మొత్తం 34 ఎకరాలలో చేపల చెరువు చేశారని తన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకొని, డబ్బు చెల్లించేలా చూడా లని కోరారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

రెండో పెళ్లి చేసుకున్న భర్త పట్టించుకోవట్లేదు

తన భర్త ఈపూరు మండలం రామలాపురానికి చెందిన మరో యువతిని నమ్మించి రెండో పెళ్లి చేసు కున్నాడని, తనను, నలుగురు పిల్లలను పట్టించుకోవడం లేదని దుర్గి మండలం ఆత్మకూరుకి చెందిన మందా కృపమ్మ ఫిర్యాదు చేశారు. కుటుంబ పోషణ భారంగా ఉందని, తనకు న్యాయం చేయాలని కోరింది.

ఏ కారణం లేకుండానే గొడవ

సమీప గృహంలో ఉండే జ్యోత్న అనే మహిళ ఏ కారణం లేకుం డానే తమను దుర్భాషలాడుతోందని ఇదేమని ప్రశ్నిస్తే దాడికి ప్రయత్నించారని రొంపిచర్ల మండలం కొత్తపల్లికి చెందిన బత్తుల జై రామ్, యశోద దంప తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై రొంపిచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని ఎస్పీ దృష్టికి తెచ్చారు.

సాగు భూములకు పట్టాదారు పాసుపుస్తకాలివ్వండి

ప్రజాశక్తి - నరసరావుపేట

సోమవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంసిపిఐయు నాయకులు రెడ్ బాషా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ ధర్నాలో పిడుగురాళ్ల మండలం వేమగిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వేమగిరిలో నివసిస్తున్న 300లకు పైగా చిన్న,సన్నకారు వ్యవసాయ రైతు కుటుంబాలకు కనీస అవసరాలు రోడ్లు, నీరు, కరెంటు లాంటి సౌకర్యాలు లేవని, నివసిస్తున్న ఇళ్ల స్థలాలకు పట్టాలు లేవని అందువలన గ్రామాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు, అసౌకర్యాలకు గురవుతున్నారని ఇకనైనా ప్రభుత్వం వారు త్వరగా స్పందించి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నివసిస్తున్న 300కు పైగా ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ,చిన్న సన్నకారు వ్యవసాయ కుటుంబాలు గ్రామంలోని పోరంబోకు భూమిని తరతరాలుగా ఎకరా, అరఎకరగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు వారిని సాగుచేసుకో నీయకుండా అడ్డుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు తమ పై దయ ఉంచి తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు తూమాటి మణికంఠ, కుందా శ్యాంప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు గాదె కుమారి, మహిళా సంఘం నాయకురాలు, పెద్ద ఎత్తున గ్రామంలోని మహిళలు కూడా పాల్గొన్నారు.

జెసికు వినతిపత్రం అందజేస్తున్న ఎంసిపిఐయు నాయకులు రెడ్ బాషా, వేమగిరి గ్రామస్తులు

టిడిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-మాచర్ల

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితుల పథకాల రద్దు, దళితులపై దాడుల తప్ప వారికి జరిగిన మేలు ఏమీ లేదని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్‌సి సెల్ కార్యదర్శి ఎస్ కుమార్ విమర్శించారు. ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ దళితుల కోసం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్‌సి సబ్ ప్లాన్ ఏమైందో అర్థం కావటం లేదన్నారు. దళిత కార్పోరేషన్ నిధులు ఏమైనట్లో తెలియజేయాలని ప్రశ్నించారు. 'దళితులు నా బంధువులు 'అన్న ముఖ్యమంత్రి, వారిపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకు ఉంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. దళితులకు ఈ ప్రభుత్వంలో తీవ్రమైన ఆన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిటిపి ఎస్‌సి సెల్ నాయకులు మాచర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సరోజిని దేవికి సన్మానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ :మాచర్ల మండల అభివృద్ధి అధికారి సరోజినీ దేవి ని వాసవి ఆర్యవైశ్య వద్ధాశ్రమ అధ్యక్షులు పిచ్చయ్య ఘనంగా సన్మానించారు. కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా స్థానిక వద్ధాశ్రమంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి పాల్గొని ప్రసంగిస్తూ పోలిశెట్టిపిచ్చయ్య సేవలు ఎనలేనివని, వృద్ధులకు సేవ చేయటం ఎంతో అదృష్టమన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు మేడా వెంకటలక్ష్మి, కమిటీ సభ్యులు చుండూరు సత్యనారాయణ, పరిటాల ధనలక్ష్మి, పోలురీ సత్యనారాయణ, పోలిశెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన హనుమాన్ వ్యాయామశాల విద్యార్థిని

ప్రజాశక్తి-మాచర్ల

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ఈ నెల17, 18, 19 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎపి స్టేట్ మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 55 కేజిల విభాగంలో స్థానిక హనుమాన్ వ్యాయామశాల విద్యార్థిని కందుకూరి హైమావతి సెకండ్ ప్లేస్ సాధించింది. ఈ సందర్భంగా హైమావతిని స్థానిక వ్యాయామశాల కోచ్‌లు రాచమంటి ఆదివిష్ణుయాదవ్, గౌస్ మొహిద్దిన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిమ్ సీనియర్ సభ్యులు గోగుల ఆంజిరెడ్డి, గాదె శ్రీనివాసరావు, జాని, పులుసు రఘునాథరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు అభినందించారు.

సందర్శకులకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

పాత మంగళగిరి బైపాస్ రోడ్డు వెంబడి దుర్గా నగర్ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం సాముూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు జరిగాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే బిసిలకు గుర్తింపు

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి హయంలో వెనుకబడిన తరగుతుల ప్రజలు మరింత వెనుకబాటుకు గురవుతున్నారని బిసి సంక్షేమ శాఖ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గుజ్జనగుండ్ల లోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి హయంలోనే బిసిలకు రాజకీయ గుర్తింపువచ్చిందన్నారు. బూటకపు హామీలతో బీసీ వర్గాలను మభ్యపెట్టి వైసిపి అధికారంలోకి వచ్చిందని శేషయ్య విమర్శించారు. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. అల్పసంఖ్యాక వర్గాలకు మండలిలో తగు ప్రతినిత్యం కల్పిస్తామన్న హామీ ఏమైందని శేషయ్య ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారన్నారు. బిసిల సమస్యలపై చర్చించేందుకు మంగళవారం స్థానిక ఎన్‌జివో కల్యాణ మండటపంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బిసిలు పెద్దసంఖ్యలో పాల్గొనాలనికోరారు.

వాహనదారులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆటోలు, ఇతరవాహనాలను ట్రాఫిక్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు.వీటిని పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌కు తరలించారు. డిఎస్‌పి బాలసుందరరావు పర్యవేక్షణలో సిఐలు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఎస్ఐలు నారాయణరెడ్డి, మౌలాల షరీఫ్ డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. 17 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఆటో డ్రైవర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి, ఆటో డ్రైవర్ లకు యూటర్న్ వద్ద, జంక్షన్ వద్ద జాగ్రత్తగా నడపాలని, మితిమీరిన వేగం తో నడపవద్దని, స్కూల్ పిల్లలను వారి ఇంటి వద్దకు సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించాలని ఆదేశించారు. డ్రైవ్ చేయు సమయములో పాటించవలసిన ట్రాఫిక్ నిభందనలు తెలియపర్చారు.ఓవర్ లోడ్ పనికిరాదని అలా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థి మేలుకో.. భవిష్యత్తు కాపాడుకో..

ఓటు విలువపై టిఎన్‌ఎస్‌ఎఫ్ అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

విద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో నినాదంతో కళాశాలలో విద్యార్థులకు ఓటు విలువపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ తెలిపారు. ఈమేరకు సోమవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా చేరాలన్నారు. విద్యార్థుల్లో ఓటు హక్కు గురించి అవగాహన చేస్తూ, వారి యొక్క హక్కుల గురించి వారికి వివరిస్తూ, కొత్తగా ఓటు హక్కు పొందవలసిన విద్యార్థులను జాబితాల్లోకి చేర్పిస్తూ రాష్ట్ర భవిష్యత్తు, విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు.వైసిపి హయంలో విద్యార్థులకు రావాల్సినపథకాల్లో కోతలు విధించారని తెలిపారు. అనేక పథకాల్లో కోతలు విధించి విద్యార్థులను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమత రావు, నాయకులు కుంచకర్ల ధర్మతేజ, ఏలూరి నరేంద్ర, దంత ప్రశాంత్ గౌడ్, నక్క హేమంత్, మురళి, నాగార్జున, తేజ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నా క్యాంటీన్లు

ప్రజాశక్తి-తెనాలి

అన్నదానం ప్రారంభిస్తున్న డిఎల్ కాంతారావు

పట్టణంలో అన్న క్యాంటీన్లు నిర్వి ఘ్నంగా కొనసాగు తున్నాయి. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో పట్టణం లోని గెయిటీ థియే టర్ సమీపంలో, అలాగే శివాజీ చౌక్ కూడలిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లు సోమవారం నాటికి 473వ రోజుకు చేరాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దావులూరి లక్ష్మీ కాంతారావు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు అతి తక్కువ ఖర్చుతో టిడిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, వాటిని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిందన్నారు. ఈ నేపథ్యంలో పేదలను ఆదుకునేందుకు అలపాటి రాజేంద్రప్రసాద్ దాతల సాయంతో అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా కల్లూరి సీతారామయ్య, భారతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, ఉప్పాల రవీంద్రబాబు మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు అన్న క్యాంటీన్లో అన్నదానానికి సహకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పానకాల స్వామి గుడిలో సందర్శకుల పరేషాన్

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఎగువ దిగువ సన్నిధిలో పానకం తయారీ, కొబ్బరికాయల విక్రయంపై పలు విమర్శలు వస్తున్నాయి. ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండి ప్రతిరోజూ సందర్శకులు వస్తుంటారు. స్వామివారికి పోసే పానకం బిందెకు రూ.55-60 పెట్టి కొనాల్సి ఉంటుంది. అయితే దీని తయారీకి మంచి నీరు ఉపయోగంచడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. దిగువ సన్నిధి సత్రం గదుల వద్ద నుండి ఆలయానికి నీరు సరఫరా కోసం పైపులైన్లు వేసి బోరు వాటర్ సరఫరా చేస్తున్నారని, అవి తాగడానికి ఉప్పగా ఉంటుండగా వాటితోనే పానకం తయారు చేసి అమ్ముతున్నారని, పానకం కూడా చాలా పల్చగా, నాశిరకంగా ఉంటోందని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా పానకాల స్వామి కొండపైన కొబ్బరికాయలను పెద్దవి రూ.25కు విక్రయించాలనేది నిబంధన కాగా వేలాన్ని దక్కించుకున్న వారు మాత్రం చిన్నసైజు కాలయలనే రూ.30కు అమ్ముతున్నారని, వాస్తవానికి పెద్దకాయలు మాత్రమే విక్రయించాల్సి ఉందని మరికొందరంటున్నారు. దీనిపై ఆలయ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు, సందర్శకులు కోరుతున్నారు.

ప్రాంగణ ఎంపికల్లో యూనివర్సల్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల పరిధిలోని డోకిపర్రు సమీపంలో యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలను సోమవారం నిర్వహించారు. వీటిఎస్ ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ ఆధ్వర్యంలో రెండు దశలలో ఎంపికలు నిర్వహించారు. మొదటి దశలో రాత పరీక్ష, వాటిలో ఉత్తీర్ణులైన వారికి రెండో దశలో టెక్నికల్ అండ్ హెచ్ఆర్ పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఫాతిమా మర్రెడ్డి మాట్లాడుతు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థులు ఆర్ సంధ్యారాణి, ఎం అలేఖ్య, ఎం గాయత్రీ దేవి, బి నాగ గాయత్రి, టి వెంకట ప్రసాద్ రెడ్డి 6ఎల్‌పి ప్యాకేజీతో ఎంపికయ్యారని తెలిపారు. కళాశాలలో నిర్వహించిన టెక్నికల్ ట్రైనింగ్ విద్యార్థులు ఎంపిక అవ్వడానికి ఉపయోగపడిందని ఆయన తెలిపారు. వీ టి ఎస్ ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ మాట్లాడుతు విద్యార్థులు తమకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని మెరుగైన స్ఫూర్తితో ఉద్యోగం సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులను కరస్పాండెంట్, అధ్యాపకులు అభినందించారు.

ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాల కు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రటరి ఫాతిమా మరి రెడ్డి

8వ రోజుకు గుంటూరు ఛానల్ దీక్షలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించాలని కోరుతూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో చేపట్టిన నిరసన దీక్ష సోమవారానికి 8 వ రోజు కు చేరుకుంది. గుంటూరు ఛానల్ పొడిగింపుకు నిధులు వెంటనే కేటాయించాలని అప్పటివరకు ఆందోళనలు ఆగవని నిరసనలో పాల్గొన్న నాయకులు తెలిపారు. సోమవారం దీక్షలో రైతుల పెద్ది ఉమామహేశ్వరరావు, ముత్తవరపు వెంకయ్య చౌదరి, పెర్నెని సాంబయ్య, దొప్పలపుడి నాగేశ్వరరావు, పెద్ది పెద్దబ్బాయి, పెద్ది రామారావు, పెద్ది శ్రీనివాసరావు, ముత్త వరపు చిన్నవెంకయ్య, దొప్పలపూడివెంకటేశ్వర్లు, కారుమంచి ఉమాశంకరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతోనే దూడలకు ముర్రుపాలు తాగించాలి

నిడుబ్రోలు ప్రభుత్వ పశు వైద్యశాల ఏడీ డాక్టర్ కేశవరావు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పుట్టుకతోనే గంటలోపు దూడలకు ముర్రుపాలు తాగించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని నిడుబ్రోలు ప్రభుత్వ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కేశవరావు తెలిపారు. పుట్టిన పది రోజుల్లో మొదటి డోసు కింద నట్టల నివారణ మందు వేయాలని, 40 రోజుల తర్వాత రెండవ విడత, 70 రోజుల తర్వాత మూడో విడత నట్టల నివారణ మందు పశువులకు వేయాలని ఆయన రైతులకు సూచించారు. దూడకు రోజుకు రెండు నుండి మూడు లీటర్ల పాలు తాగించినట్లయితే దూడ ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. జనపకట్ట, పిల్లి పెసర వాడటం వల్ల పాలలో వెన్న శాతం కూడా పెరుగుతుందన్నారు. పాడి పరిశ్రమపై రైతులు పశు వైద్యుల సలహాలు సూచనలు పాటించి అధిక పాల దిగుబడులు సాధించాలని డాక్టర్ కేశవరావు తెలిపారు.

'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి :యువతలో ఉత్సాహాన్ని నింపేందుకు, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంత్ రావు సోమవారం తెలిపారు. డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి మూడవ తేదీ వరకు నిర్వహించే పోటీలకు వచ్చేనెల 13 లోగా ఎంట్రీలను నమోదు చేసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుంచి పోటీలు ఉంటాయని, 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనవచ్చునన్నారు. పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలు ఉంటాయన్నారు. పోటీలలో గెలిపొందిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వారి పరిధిలోని సచివాలయం ద్వారా కానీ, ఆన్లైన్ పోర్టల్ లో గాని,1902 నంబర్ ద్వారా గాని ఎంట్రీలను నమోదు చేసుకోవచ్చన్నారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఆసక్తి కలవారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి :ఆడుకుందాం ఆంధ్ర ర్యాలీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మంగళగిరి పట్టణంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ఆడుకుందాం ఆంధ్ర ర్యాలీ వలన శారీరకంగా మానసికంగా ఉత్సాహవంతులుగా యువత తయారవుతుందని అన్నారు. క్రీడల్లో యువత రాణించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఎంటిఎంసి కమిషనర్ వి నిర్మల కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం 50 రోజులపాటు జరుగుతుందని అన్నారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల్లో తిరిగి కార్పొరేషన్ కార్యాలయం చేరుకుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కే హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ వి ఎం లక్ష్మీపతిరావు, డిప్యూటీ కమిషనర్ బి శివారెడ్డి, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ఓటు హక్కు వినియోగం ద్వారా సాధించవచ్చని తెనాలి తహశీల్దార్ కె రవి బాబు పేర్కొన్నారు. స్థానిక కొత్తపేట ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన స్వీప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓటర్లలకు క్రమబద్ధమైన అవగాహన, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం (స్వీప్) కార్యమాన్ని తహశీల్దార్ విద్యార్థులకు వివరించారు. ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు తప్పనిసరి అన్నారు. 18 ఏళ్ళు నిండిన విద్యార్థులు తమ ఓటు హక్కును ఆన్ లైన్ విధానం ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది బిఎల్ఓలు నిర్వహిస్తున్న సర్వే లో విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ చేయించాలని కళాశాల యాజమాన్యంకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 17 ఏళ్ళు నిండిన ప్రోస్పెక్టీవ్ ఓటర్ల వివరాలను కూడా ఆన్ లైన్ చేయించాలని బిఎల్వోలకు ఆదేశించారు.

టిడిపి కార్యాలయంలో పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి పేరిట ముద్రితమైన పుస్తకాన్ని తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయం టిడిపి బీసీ సెల్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ నాయకులు మాట్లాడుతూ వైసిపి హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. బీసీలపై దాడులు పెరిగాయని అన్నారు. 74 మందిని హత్య చేశారని విమర్శించారు. 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు కానీ నిధులు మాత్రం లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కే అంకమ్మరావు, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, బీసీ సెల్ నాయకులు జి ధనుంజయ రావు, టి జానకి దేవి, వాకా మాధవరావు, సింహాద్రి రామారావు, ఏ నాగబాబు, మునగపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థినికి పతకం

ప్రజాశక్తి-గుంటూరు

స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఈనెల 25న నర్సరావుపేట మున్సిపల్ స్టేడియంలో నిర్వహిఎచిన 67వ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలలో గుంటూరు, శ్యామలా నగర్‌లోని శ్రీచైతన్య బ్రాంచ్ విద్యార్థి పర్చూరి వెంకటసాయి చేతనశ్రీ అండర్-14 విభాగంలో 80 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకం సాధించింది.అలాగే చేతనశ్రీ బీహార్‌లో జరగబోయే స్కూల్‌గేమ్స్ నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికైంది.ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్స్ ఏజిఎం డాక్టర్ ఎన్.అంజయ్య, ప్రిన్సిపల్ కె.అరుణ, డీన్, ఏఒ, పిటి ఎన్.లక్ష్మీనారాయణ విద్యార్థినిని అభినందించారు.

చేతన శ్రీని అభినందిస్తున్న ఎజిఎం, ప్రిన్సిపాల్

విద్యతో పాటు నైపుణ్యాలూ పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసి కళాశాలలో 62వ జాతీయఫార్మసీ వారోత్సవ ముగింపు వేడుకలు సోమవారం నిర్వహించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. కళాశాల గ్రంథాలయంలోని ఫార్మసీ పత్రికలను చదివి నూతన పరిశోధనలను గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఫార్మసీ నిపుణులకు ఉపాధి అవకాశాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఫార్మాసుటిక్స్ డిపారు మెంటు విభాగాధిపతి, ఇండియన్ ఫార్మసుటికల్ అసోసియేషన్ అమరావతి శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.సీతాదేవి, కళాశాల హానరరి చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ-పోస్టర్ ప్రదర్శన, క్విజ్, మెమరీ గేమ్స్, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, పి. శ్రీవిద్య, పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న అనిల్‌కుమార్, తదితరులు

సిఎం సమక్షంలో వైసిపిలో చేరిన చలమారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గ మాజీ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కొమ్మారెడ్డి చలమారెడ్డి సోమవారం తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. 2014లో మాచర్ల అసెంబ్లీకి టిడిపి అభ్యర్థిగా పోటి చేసి ప్రస్తుత ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతిలోనే స్వల్ప తేడాతో ఓటమి పాలైనాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా 5 ఏళ్ళు పాటు చలమారెడ్డి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా పని చేశారు. 2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ అన్నపురెడ్డి ఆంజిరెడ్డికి రావటంతో మనస్థాపానికి గురైనప్పటికి తరువాత పార్టీ కోసం పని చేశారు. తదనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో రాజకీయాలకు కొంత దూరంగా ఉన్నారు. మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా జూలకంటి బ్రహ్మారెడ్డి వచ్చిన తరువాత చలమారెడ్డి ఈ నిర్ణయం తీసుకోని వైసిపిలోకి తన అనుచరులతో కలిసి వెళ్ళటం మాచర్ల నియోజకవర్గంలో కొంత హట్ టాపిక్‌గా మారింది. మాచర్ల నుండి చలమారెడ్డి పెద్దఎత్తున తన అనుచరులతో కలిసి తాడేపల్లి వెళ్ళి అక్కడ వైసిపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, వైసిపి యువజన సంఘ ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అవార్డు పొందిన కెఎల్‌యు వర్సిటీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అత్యున్నత డిజిటల్ అభ్యాసాలను స్వీకరించడంతో పాటు విద్యార్దులకు వీడియోల రూపంలో పాఠ్యాంశాలు అర్ధమయ్యేలా చేయడంలో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ దేశానికే తలమానికంగా నిలిచిందని వర్శిటీ ప్లానింగ్ మరియు డెవలప్ మెంట్ డీన్ డాక్టర్ వి.రాజేష్ సోమవారం తెలిపారు. ఈ నెల 24న డిల్లీలోని ఐఐటి ప్రాంగణంలో జరిగిన సదస్సులో దేశంలోని వీ బాక్స్ అనే సాఫ్ట్ వేర్ సంస్థ డీమ్డ్, ప్రయివేటు రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు భోదనా పరమైన ప్రమాణాలను బట్టి ఆయా విశ్వవిద్యాలయాలను ఎంపిక చేసి, వాటిలో పాత భోదనా పద్దతులకు స్వస్థి పలికి ఆధునిక టెక్నాలజీతో భోధనా పరమైన మార్పులను తీసుకువచ్చిన విశ్వవిద్యాలయాలకు అవార్డులను ప్రకటించింది. ప్రకటించిన అవార్డులలో ప్రథమ స్థానం కెల్ యు డీమ్డ్ యూనివర్శిటీకి దక్కడం ఎంతో గర్వంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నెల 24న డీల్లీలోని ఐఐటి ప్రాంగణంలో జరిగిన సదస్సులో నేషనల్ ఎడ్యుకేషనల్ ఫోరం చైర్మన్ అనిల్ సహస్ర బుద్దే, మాజీ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి, కాన్పూర్ ఐఐటి ప్రొఫెసర్ ఆర్ఎస్ శర్మ, వీ బాక్స్ సాఫ్ట్ వేర్ సంస్థ సిఇఒ నిర్మల్ సింగ్ చేతుల మీదుగా కెఎల్ యు తరుపున ప్లానింగ్ మరియు అభివృద్ధి అసోసియేట్ డీన్ కె.జ్యోతిష్య బ్రహ్మాచారి ప్రథమ ర్యాంకు అవార్డును స్వీకరించారని పేర్కొన్నారు. వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు తమ వర్శిటీకి రావడం వెనుక కెఎల్ యు యాజమాన్యం, ప్రతినిధులు చేసిన కృషికి ఫలితమని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

అవార్డును అందుకుంటున్న కెఎల్‌యు అసోసియేట్ డీన్ కె.జ్యోతిష్య బ్రహ్మాచారి

కలెక్టర్ స్పందనకు155 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందనలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ జి.రాజకుమారి, డీఆర్ఓ కే.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రరావు, ఆర్డీఓ పి.శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 155 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, మెప్మా , హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

రెవెన్యూ రికార్డుల్లో భూమి వివరాలు తారమారు

తమ భూమి వివరాలను, సర్వే నెంబర్లను ఉద్దేశపూర్వకంగా రెవెన్యూ రికార్డు, ఆన్‌లైన్ రికార్డులలో ట్యాంపరింగ్ చేసిన తాడికొండ తహశీల్దారు కార్యాలయ సిబ్బందిపై, లాం గ్రామ సచివాలయ సిబ్బందిపై విజెలెన్స్, ఎసిబి విచారణ జరిపించాలని యర్రంశెట్టి బాలకృష్ణ ఫిర్యాదు చేశాడు. లాం గ్రామ పంచాయితీలో తమ తండ్రి యర్రంశెట్టి నాగేశ్వరరావు సర్వే నెంబర్ 264/ఎ లో 90 సెంట్లు భూమిని కొనుగోలు చేశారని, దస్తావేజు నెంబర్ 740/1985గా రిజిస్టర్ చేసుకొని, పట్టాదారు పాస్ పుస్తకం తహశీల్దారు కార్యాలయం నుండి పొందారన్నారు. అయితే తహశీల్దారు కార్యాలయంలో తమ భూమిని ఇష్టానుసారం తారుమారు చేశారని తెలిపారు. ఈ విషయమై రికార్డులు సరిచేయమని, సర్వే మా భూమికి హద్దులు చూపించమని అనేక సంవత్సరాలుగా తిరుగుతున్నా తహశీల్దారు కార్యాలయం వారు, పంచాయతీ కార్యాలయం సిబ్బంది ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కావున తనకు న్యాయం చేయాలని బాలకృష్ణ కోరారు.

బ్రెయిలీ ప్రెస్‌కు కాంపౌండ్ నిర్మాణాన్ని ఆపాలి

స్థానిక బృందాన్ గార్డెన్స్‌లోని విభిన్న ప్రతిభావంతుల వసతి ప్రాంగణంలో బ్రెయిలీ ప్రెస్‌కు ప్రత్యేకంగా చేపడుతున్న కాంపౌండ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వసతి గృహ విద్యార్థులు స్పందనలో అర్జీ అందచేశారు. దీని వల్ల విద్యార్థులు ఇబ్బంది పడతారని చెప్పారు. వయోవృద్ధుల సంక్షేమ శాఖకు బృందావన్ గార్డెన్స్‌లో రెండెకరాల స్థలం ఉందని, దానికి నాలుగువైపులా ప్రహరీ ఉందని చెప్పారు. ఆదే ప్రాంగనంలో ఏడీ కార్యాలయం, హాస్టల్, బ్రెయిలీ ప్రెస్ ఉన్నాయన్నారు. అయితే బ్రెయిలీ ప్రెస్ వరకూ ప్రత్యేకంగా కాంపౌండ్ ఏర్పాటు చేయటానికి విభిన్నప్రతిభావంతుల కార్పొరేషన్ ద్వారా రూ.30లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. దీని కోసం ఎన్నో ఏళ్లుగా నీడనిస్తున్న మర్రిచెట్టును కూడా అటవీశాఖ అనుమతి లేకుండా తొలగించారన్నారు. కాంపౌండ్ ఏర్పాటు చేస్తే విద్యార్థులు ప్రాంగణంలో వ్యాయామం చేసుకోవటానికి, ఆటలకు సరిపడా స్థలం ఉండదన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో విద్యార్థులు ప్రసన్నకుమార్, రవీంద్ర, అనిల్, బెంజిమెన్, శివ, జాన్‌బాబు తదితరులున్నారు.

పేరేచర్లకు తాగునీటి సమస్యను తీర్చాలి

20వేల మందికిపైగా జనాభా ఉన్న గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని పేరేచర్ల ఎంపిటిసి, గ్రామస్తులు స్పందనలో అర్జీ అందజేశారు. గ్రామంలో రోజు మార్చి రోజు మాత్రమే కుళాయిలకు నీరు ఇస్తు న్నారని, అది కూడా అర్ధగంట మాత్రమే ఇస్తున్నారని, ప్రజలకు అవసరాలకు సరిపోవట్లేదని తెలిపారు. మేడికొండూరు చెరువు నుండి నీరు తీసుకుంటున్నామని, ఆ చెరువులో నీరు ఉంటేనే పేరేచర్లకు సరఫరా ఉంటుందన్నారు. చెరువులో నీరు తగ్గితే గ్రామానికి నీరు ఉండదన్నారు. కావున పేరేచర్లలో మేజర్ కాల్వ పక్కనే ఉన్న అంకమ్మ చెరువును పూడిక తీసి, వినియోగంలోకి తేవాలని, ప్రజల దాహార్తి తీర్చాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎంపిటిసి పాములపాటి సురేష్, పి.సాంబశివరావు, ధనేకుల వెంకట్రావు, జె.సుబ్బారావు, మన్నే శ్రీనివాసరావు ఉన్నారు.

జిఎంసి స్పందనకు 30 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, అర్జీలు రీఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ స్పందనలో వివిధ సమస్యలపై 30 ఫిర్యాదులు అందాయి. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 7 ఫిర్యాదులు ఉన్నాయి.కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డి.సి.పి.లు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

వర్సిటీలో సైన్స్ ప్రదర్శనకు విశేష స్పందన

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ విభాగంలో సైన్స్ ప్రదర్శనశాలను నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ ప్రదర్శనశాలను తిలకించేందుకు నంబూరులోని వివా స్కూలు విద్యార్థులు సందర్శించి వాటి యొక్క ఉపయోగాలను మరియు వాటి ప్రాముఖ్యతను గూర్చి ఆధ్యాపకుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. తద్వారా సైన్స్ కోర్సుల పట్ల మక్కువను పెంచుకున్నట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన స్టడీ టూర్లను నిర్వహించేందుకు పాఠశాలలు, కళాశాలలు ఎప్పుడూ ముందుంటాయని అందులో భాగంగా వర్సిటీ కూడా ఇటువంటి ప్రదర్శనశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సైన్స్ కోర్సులు పట్ల అవగాహన కల్పించనున్నట్లు జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ విభాగాధిపతి, ఓ.ఎస్.డి ప్రొఫెసర్ కే. సునీత తెలిపారు. విద్యార్థులకు సైన్స్ కోర్సుల ప్రాముఖ్యతను వివరించడానికి ప్రత్యేకంగా విభాగం విద్యార్థులు వి. షణ్ముఖ కళ్యాణ్, శివ కోటయ్య, రాజకుమార్ తదితరులు అన్ని విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ జి. సింహాచలం, ప్రొఫెసర్ వీరయ్య, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.